السنّة النبوية وعلومها
www.sunnah.global

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ నమాజును తక్బీర్ ద్వారా , మరియు ఖిరాత్ పఠనాన్ని ‘అల్హందులిల్లాహి రబ్బీల్ ఆలమీన్ ’ ద్వారా ప్రారంభించేవారు

విశ్వాసుల మాతృమూర్తి ఆయిషా రదియల్లాహు అన్హా ఉల్లేఖన : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ నమాజును తక్బీర్ ద్వారా , మరియు ఖిరాత్ పఠనాన్ని ‘అల్హందులిల్లాహి రబ్బీల్ ఆలమీన్’ ద్వారా ప్రారంభించేవారు , రుకూ చేసేటప్పుడు తలను మరీ క్రిందికి మరీ పైకి కాకుండా (వీపుకు) సమానంగా ఉంచేవారు, రుకూ నుండి లేచిన తరువాత స్థిరంగా నిలబడనంత వరకు సజ్దాలోకి వెళ్ళేవారు కాదు , సజ్దా నుండి తల లేపి సక్రమంగా కూర్చోనంత వరకు మరో సజ్దా చేసేవారు కాదు , ప్రతీ రెండు రకాతులలో ‘అత్తహియ్యాత్ ’ చదివేవారు , ఎడమ కాలును పరచి కుడికాలు నిలబెట్టి కూర్చునేవారు , షైతాన్ మాదిరి కూర్చోవడాన్ని వారించేవారు , జంతువుల వలె రెండు చేతులను నేలపై చాచి పెట్టడాన్ని వారించేవారు , చివరగా తన నమాజును సలాం చేస్తూ ముగించేవారు.

[ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు :]

విశ్వాసులకు తల్లి ఆయిషా రదియల్లాహు అన్హా , ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నమాజు గురించి ఇలా తెలిపారు : ఆయన తక్బీరే తహ్రీమతో నమాజు ప్రారంభించేవారు , «అల్లాహు అక్బర్ » అని పలికేవారు , మరియు సూరతుల్ ఫాతిహాతో పఠనాన్ని ప్రారంభించేవారు : «الحَمْدُ لِلَّهِ رَبِّ العَالَمِينَ... (సర్వలోకాలకు ప్రభువైన అల్లాహ్ మాత్రమే సమస్త స్తోత్రాలకు అర్హుడు ...)». ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం రుకూ చేసినప్పుడు , తన తలను పైకి గానీ క్రిందికి గానీ వంచకుండా, దానిని (వీపుకు) సమంగా నిటారుగా ఉంచేవారు . మరియు రుకూ నుండి లేచినప్పుడు , సజ్దా చేయడానికి ముందు పూర్తిగా నిటారుగా నిలబడేవారు . మరియు మొదటి సజ్దా నుండి తల ఎత్తినప్పుడు , పూర్తిగా కూర్చుని స్థిరపడిన తరువాతే రెండవ సజ్దా చేసేవారు . ఆయన ప్రతి రెండు రకాతుల తర్వాత తషహ్హుద్ కోసం కూర్చున ః, « التحيات لله والصلوات والطيبات... (సమస్త అభివాదాలు, ప్రార్థనలు మరియు పవిత్రమైనవన్నీ అల్లాహ్ కొరకే ...)» అని పఠించేవారు . ఆయన రెండు సజ్దాల మధ్యలో లేదా తషహ్హుద్ కోసం కూర్చున్నప్పుడు , తన ఎడమ కాలును పరచి దానిపై కూర్చుని , కుడి కాలును నిలబెట్టేవారు . నమాజు చేసేవాడు తన నమాజులో షైతాను వలె కూర్చోవడం నిషేధం . అది ఎలాగంటే, తన పాదాలను నేలపై పరచి , తన మడమల మీద కూర్చోవడం. లేదా తన పిరుదులను నేలకు ఆనించి , కాళ్ళను నిటారుగా ఉంచి , కుక్క కూర్చున్నట్లు తన చేతులను నేలపై పెట్టడం . లేదా నమాజు చేసేవాడు సజ్దాలో మృగాల వలె తన మోచేతులను పరచి చాచడం. ఆయన ఒకసారి కుడి వైపు మరియు మరొకసారి ఎడమ వైపు «అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహ్ » అని సలాం పలుకుతూ తన నమాజును ముగించేవారు.

https://sunnah.global/hadeeth/te/show/10906


النجاة الخيرية
ALNAJAT CHARITY


لجنة الدعوة الإلكترونية
EDC
E-Da'wah Committee